01ATP02F_01ATP02F.qxd 02-02-2024 PM 11:11 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 03 ఫిబ్రవరి 2024 పేజీలు : 04


# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు

- వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఎన్నికల సన్నద్ధత, ఎలక్టోరల్ రోల్ సమస్యలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితాలో డూప్లికేట్ డెత్ కేసులు, మోర్‌డెన్ 10 ఎలక్టర్స్, తదితర వాటికి సంబంధించి కొన్ని కేసులు పెండింగ్ వున్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులను నిత్యం మానిటర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే సెక్టోరియల్ అధికారులు, ఎఎల్ఎంటిలకు శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, రెండవ విడత శిక్షన వచ్చే వారంలో నిర్వహిస్తామన్నారు. జిల్లాలో పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, అడిషనల్ పోలింగ్ సిబ్బందిని గురి ్తంచామన్నారు. జిల్లాలో 10 వరకు పోలింగ్ స్టేషన్లలో మౌళిక వసతుల కల్పన చేపట్టడం జరుగుతోందని వారం రోజుల్లోపు పనులు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో మద ్యం, డబ్బు అక్రమ రవాణా జరగకుండా సరిహద్దు చెక్‌పోస్టులను బలోపేతం చేశామన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులను నిత్యం మానిటర్ చేయాలన్నారు. అన్ని వివరాలు ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్‌కు పంపించాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనలు పాటించాలని, ఎన్నికల విధులపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఎన్నికల సన్నద్ధతపై అందరూ అప్రమత్తంగా వుండాలన్నారు. ఈఆర్‌ఒలు, ఎఈఆర్‌ఒలు, నోడల్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం ఈఆర్‌ఒలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిత్యం అప్రమత్తంగా వుండాలన్నారు. బిఎల్‌ఒలతో క్షేత్రస్థాయిలో ఇంటరాక్ట్ కావాలని, సంబంధిత ఎఈఆర్‌ఒలతో ఈఆర్‌ఒలు సమావేశం నిర్వహించాలన్నారు. క్లెయిమ్స్‌లను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ఈఆర్‌ఒలు వారి పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని వ్యక్తిగతంగా తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి ఏర్పాట్లు చేపట్టాల్సి వుందో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు చేపట్టాలన్నారు. ప్రతి చోట బోర్‌వెల్, ఫర్నీచర్, గేట్స్, విద్యుత్ సరఫరా, తదితర పనులు జరుగుతున్నాయా లేదా అనేది పరిశీలించాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు గంధ్రి వెంకటేష్, రాణిసుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, ఈఆర్‌ఒలు వెంకటేశ్వర్లు, కరుణకుమారి, వెంకటనారాయణమ్మ, వరప్రసాద్, డిప్యూటి కలెక్టర్ విశ్వనాథ్, డిఐఒ రవిశంకర్, ఎన్నికల సెల్ సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తహశీల్దార్లు, ఎన్నికల డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటున్నారు

- ఆంధ్రాలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి లేదు
- రఘువీరారెడ్డి ఎలా దోచుకున్నాడో అందరికీ తెలుసు
- దిన కూలీకి టికెట్ ఇచ్చిన వైఎస్ జగన్
- రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. చిత్రంలో సమన్వయకర్తలు శాంతమ్మ, ఈరలక్కప్ప



మడకశిర నియోజకవర్గంలో సిద్ధం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటున్నారని, వైఎస్ షర్మిల చంద్రబాబు డైరెక్షన్‌లో నడుస్తోందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి సీఎంగా కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నప్పుడు ఏ విధంగా దోచుకున్నారో ప్రజలకు తెలుసని ఆయన ఆరోపించారు. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ, గోళ్ళ, తదితర మండలాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కోట్ల రూపాయలకు ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటున్నారు అని ఆయన విమర్శించారు. సిఎం వైఎస్.జగన్ ఉపాధి హామీ దిన కూలీ అయినా ఈరలక్కప్పకు మడకశిర టికెట్ ఇచ్చారు. ఇలాంటి ధైర్యం చంద్రబాబునాయుడు చేయగలడా అని ఆయన సవాల్ విసిరారు. ఏ పార్టీ డబ్బు ఉన్న వాళ్లకి టికెట్ ఇస్తోందో ప్రజలు గమనిస్తున్నారు. కులం, మతం, పార్టీ చూడకుండా సిఎం వైఎస్.జగన్ పథకాలు అందిస్తున్నారు. గతంలో జన్మభూమి కమిటీలు వారి కావాల్సిన వారికి మాత్రమే పథకాలు అందించేవి,

మిగతా 2 లో...

# ఎసిబి వలలో విద్యుత్‌శాఖ తిమింగలం



ఎసిబి అధికారులు ట్రాన్స్‌కో ఎఇని అదుపులోకి తీసుకున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

గుత్తి ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని లంచాల తిమింగలంగా మారిన ఓ సహాయ ఇంజనీర్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు ఓ రైతు వద్ద లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా అవినీతి నిరోధకశాఖ అధికారులకు పట్టుబడ్డాడు. గుత్తి డివిజన్ గుంతకల్లు సబ్‌డివిజన్ పరిధిలోని వజ్రకరూరు మండలంలో ఎఇగా చంద్రశేఖర్ పనిచేస్తున్నారు. అదే మండలం చాబాల గ్రామానికి చెందిన రైతు ఆనంద్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోగా సదరు ఎఇ 30 వేల రూపాయల లంచం డిమాండ్ చేశాడు. దీంతో రైతు 20 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. డబ్బులు ఇచ్చేందుకు అతను అవినీతి నిరోధకశాఖ అధికారుల సహాయం కోరాడు. తదుపరి గురువారం రాత్రి గుత్తి ఆర్టీసి బస్టాండ్‌లో రైతు వద్ద లంచం తీసుకుంటున్న చంద్రశేఖర్‌ను ఎసిబి అధికారులు డిఎస్‌పి వెంకటాద్రి, సిఐ ప్రభాకర్‌గౌడ్ అధ్వర్యంలో దాడులు నిర్వహించి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతన్ని డివిజనల్ ఎగ్జిక్యూటీవ్ కార్యాలయానికి తరలించారు. కాగా శుక్రవారం నిందితున్ని కర్నూల్ జిల్లా ఎసిబి కోర్టులో హాజరుపరిచారు. కాగా సదరు ఎఇపై గతంలో పలు ఆరోపణలు వున్నాయి.

# ఎన్నికల్లో పోటీ చేసేది.. గెలిచేది నేనే..

- కదిరి నడిబొడ్డున చంద్రబాబు నిలబడి అభ్యర్థిగా ప్రకటించారు
- ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల యుద్ధానికి తలబడి పోతున్నాం
- 20 సంవత్సరాలుగా తనను నమ్మారు.. కార్యకర్తలు, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయలేదు
- ఎన్నికల్లో గెలవబోతున్నాం.. 70 రోజులు కష్టపడండి ఫలితం మనదే..
- అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారు.. అభిమానిస్తున్నారు
- మీడియా సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

**కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఆందోళన, భయపడాల్సిన పని లేదు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది, గెలిచేది నేనేనని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్‌స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కదిరి నడిబొడ్డున తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిలబడి టిడిపి అభ్యర్థిగా కందికుంటను గెలిపించాలన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజుటివరకు ఆస్పష్టత నాకు, అధినేత, పార్టీకి కావచ్చు. పూర్తి స్థాయిలో ఉందన్నారు. ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికల యుద్ధానికి తలబడుతున్నాం, తలబడే ముందు ఈ రకంగా ఫేక్ న్యూస్‌లు బయటికి వస్తాయని, అలాంటి వాటిని పట్టించు కోవద్దని తెలిపారు. 20 సంవత్సరాలుగా తనను నమ్మారని, పార్టీ కార్యకర్తలు, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం మీకోసం పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఐదోసారి ఎన్నికల్లో పోటీ చేయబోతున్నామని, పరిపక్వత చెందినటువంటి అభ్యర్థిగా నేను కూడా ఆలోచన చేయాలన్నారు. మిమ్మల్ని అప్పీలు చేస్తున్నా అభ్యర్థిత్వం ఎన్నికలు, ఎన్నికలు నిర్వహించుకోవడం ఇవన్నీ తనకు వదిలేయాలన్నారు. ఎన్నికల్లో గెలవబోతున్నామని స్పష్టంగా ఆయన తెలిపారు. టిడిపి అభ్యర్థిత్వాన్ని కులాన్ని చూసి ప్రకటించలేదని, ప్రజల్లో బ్రతుకు తున్నామన్న విషయాన్ని గుర్తించి చంద్రబాబు నాయుడు కదిరి నగర నడిబొడ్డున ప్రకటించార న్నారు. 70 రోజులు అందరం కూడా కేవలం రాజకీయాలు, ఎన్నికలు ఎన్నికల్లో గెలవడం కోసం ఆలోచన చేయాలే తప్పా మరొకటి చేయ కూడదన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నా రని అభిమానిస్తున్నారని వ్యతిరేకించిన వర్గాలు కూడా మనమే కరెక్టని తెలుపుతున్నారని హర్షం వ్యక్తం చేవారు. ఏకాగ్రత, పట్టుదల ఊహాలతో ఎన్నికలకు వెళ్లామన్నారు. నైతికంగా మనమే గెలిచామని, అంతర్గత శక్తులు భయపడుతున్నా రన్నారు. ఆవేశాలు, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. నియోజకవర్గంపై పూర్తిగా పట్టు ఉందని, గెలిచిన తర్వాత కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెడతామన్నారు. కార్యకర్తల త్యాగాలను వృథా కానివ్వనని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానన్నారు. పార్టీ నా కష్టాన్ని గు ర్తించింది. అందులో భాగంగా అభ్యర్థిని ప్రకటించిందన్నారు. పార్టీలో రాజకీయంగా తనకు ఓ స్థానం కల్పించారన్నారు. ఎన్నికలను ఎదుర్కొని గెలుద్దామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో .తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల నియోజకవర్గంలోని

# వైసీపీలో భగ్గుమన్న వర్గవిభేదాలు

## సమన్వయకర్తను మార్చాలని అసమ్మతినేతలు పట్టు





సమావేశంలో మాట్లడుతున్న వైసీపీ నాయకులు,

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో త్వరలో జరగబోతున్న శాసనసభ ఎన్నికల నేపత్యంలో శింగనమల నియోజకవర్గం సమన్వయకర్తగ ఎం.వీరాంజ నేయులను అదిష్టానం ప్రక టించేవిదంగా చేశానరి.అప్ప టినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె,బుక్కరాయసముద్రం, ఎమ్మెల్యేటికెట్ జొన్నలగడ్డ పద్మావతికి అదిష్టానం నిరాకరించడంతో కొత్తవారికి అందులో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని అదిష్టానం భావిస్తున్న తరణంలో ఆలూరు సాంబశివారెడ్డి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులను సంప్రదించ కుండ వారితో అభ్యర్థి గురించి మాట్లడకుండా ఏకపక్ష నిర్ణయంతో సాంబ శివారెడ్డి నేతృత్వంలో వైసీపీ నార్పల,పుట్లూరు,యల్లనూరు మండలాల్లోని వైసీపీ నేతల్లో భగ్గుమన్న వర్గవిబేదాలతో ఉన్నారు. వైసీపీ అసమ్మతినేతలందరు శుక్రవారం అనంతపురంలో సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు.ఈ కార్యక్రమానికి వైసీపీనేతలు మండలంలో పట్టున్న నాయకుల్లో నార్పల సత్యనారా యణరెడ్డి,బుక్కరాయసముద్రం రాజశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు నాగలింగారెడ్డి,గువ్వల పెద్దవెంకటరెడ్డి,జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు రామక్రిష్ణ,బోనా నాగలింగారెడ్డి,గార్లదిన్నె నారాయణరెడ్డి, మాజిఎమ్మెల్యే యామినీబాల,వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రదానకార్యదర్శి చామలూరు రాజగోపాల్, మిద్దెకుళ్ళాయప్ప, శింగనమల వంశీగోకులరెడ్డి,మాజిజడ్పిటీసీ రామక్రిష్ణ, గాండ్లకార్పరేషన్ డైరెక్టర్ నరసయ్య,మండల కన్వీనర్ నగేష్,పాల్గొన్నారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ

మిగతా 2 లో...

# గవర్నర్‌ను కలిసిన జెఎన్‌టియు విసి శ్రీనివాస్‌రావు



గవర్నర్‌కు మెమెంటోను అందిస్తున్న విసి శ్రీనివాస్‌రావు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 2ప్రభాతవార్త**

జెఎన్‌టియు విసి శ్రీనివాసరావు శుక్రవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జెఎన్‌టియుఏ వైస్ ఛాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుఏలో జరుగుతున్న అభివృద్ధి పనులను విసితో గవర్నర్ అడిగి తెలుసుకుని, యూనివర్సిటీ అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న యువచైతన్యయాత్ర



యువచైతన్యయాత్రలో పాల్గొన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి, రుద్రమనాయుడు

**యాడికి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి యాడికి మండలంలో చేపడుతున్న యువచైతన్యయాత్ర శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని కొత్తపల్లి, నిట్టూరు, చిక్కేపల్లి, తిప్పారెడ్డిపల్లి, కొత్తపెండేకల్లు, తిమ్మాపురం,నగరూరుగ్రామాల్లో కొనసాగిం ది. ఆయాగ్రామాల్లోని ముఖ్యనాయకులతో కలిసి పర్యటించారు. గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని వచ్చే ఎన్నికల తరువాత ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమనాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో జరిగిన మేలును గుర్తించి మరోమారు అండగా నిలవండి - ఎమ్మెల్యే అనంత





సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత, శంకర్ నారాయణ , శిలాఫలయాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత, శంకర్‌నారాయణ

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

వైసీపీ 56 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి మరోమారు వైసీపీకి అండగా నిలవాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని అంబేద్కర్ నగర్‌లో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి, పెనుకొండఎమ్మెల్యే అనంతపురం పార్ల మెంట్‌కన్వీనర్ శంకర్‌నారాయణతోకలిసి ఇంటిం టికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలు అత్యధికంగా నివశించే అంబేద్కర్‌నగర్, మున్నా నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా గత పాలకులు పూర్తిగా విస్మరించారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చినమాటమేరకు వైసీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చా మన్నారు. 21వ డివిజన్‌లోనే రూ.2.12 కోట్లు వెచ్చించి ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడంజరిగిం దన్నారు. పనిచేసే ప్రభుత్వానికిఅండగానిల వాల్సి న బాధ్యతమీపైనే ఉందని ప్రజలకు వివరించారు. పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకర్ నారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినిధులుగా ప్రజలంతా అడుగడుగునా ఆప్యాయతతో కూడాన స్వాగతం పలుకుతున్నారన్నారు. వైసీపీ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమం, ప్రతి వీధిలో అభివృద్ధి జరిగిం దన్నారు. అ ర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి నాయకత్వంలో నగరాభివృద్ధి జరుగుతుందని ప్రజలంతా విశ్వసవిస్తున్నారన్నారు. మరోమారు వైకాపాకు పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారన్నారు. ఈసందర్భంగా డివిజన్‌లో పర్యటించి ఎమ్మెల్యేలకు అడుగడుగునా ప్రజలు శాలువాలతో సత్కరించి తమప్రాంతాన్ని అభివృద్ధి చేసినందుకు సత్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలను ఎమ్మెల్యే చేతులు మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెలవులో ఉన్నా షోకాజ్ నోటీసులు జారీ

## - చర్చనీయాంశంగా మారిన జడ్పీ సీఈఓ ఉత్తర్వులు



**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 2ప్రభాతవార్త**

జిల్లా పరిషత్‌లో ముందస్తుగా సెలవులు పొందిన ఉద్యోగులకు విధుల్లో లేరంటూ షోకాజ్ నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. నూతన జడ్పీసీఈఓ మైకోలిథియాదేవి గురువారంసాయంత్రం కార్యాలయం లోని పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక ఏఓ, ఒక సీనియర్ అసిస్టెంట్, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లు విధుల్లో లేరంటూ షోకాజ్ నోటీసులు జారీచేశారు. అయితే ఇందులో ముగ్గురు ఉద్యోగులు రాత పూర్వకంగా ముందస్తు సెలవు పొందగా, మరోఇద్దరు ఫోన్ ద్వారా ముందస్తు అనుమతిపొంది సెలవులో వెళ్లినట్లు కార్యాలయఅధికారులు పేర్కొంటున్నా రు. అయతే సీఈఓ అనుమతిలేకుండా సెలవుపై వెళ్లారని షోకాజ్ నోటీసులు జారీ చేయడం పట్ల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహజంగా సంబంధత సెక్షన్‌ల ఏఓల అనుమతితో 10 రోజులపాటు సెలవులు పొందే అవకాశ: ఉందని, అందుకు భిన్నంగా ముందస్తు సెలవులు పొందిన మెమో కూడా ఇవ్వకుండా ఏకంగా షోకాజ్ నోటీలు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని సిబ్బంది వాపోతున్నారు. ఇందులో ఒక ఉద్యోగి హార్ట్ ప్రాబ్లమ్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ ఇదే అంశాన్ని ఉద్యోగులు సీఈఓదృష్టికి తీసుకెళ్లినా దానినిపరిగణలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహజంగా ఏదైనా తప్పు జరిగినప్పుడు మెమోలు జారీ చేయడం సహజమని అందుకు భిన్నంగా ఏకంగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం పట్ల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మొదటి తనిఖీలోనే ఐదు మంది ఉద్యోగులకు సీఈఓ మైకోలిథియాదేవి షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో రానున్న రోజుల్లో ఇంకెంత మందిపై వేటు పడుతుందన్న భయాదోళనను వ్యక్తం చేస్తున్నారు.

02ATP27_02ATP27.qxd 02-02-2024 PM 10:51 Page 1



## నేడు పెద్దిరెడ్డి నేతృత్వంలో వార్డు సభలు

**హిందూపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



పెద్దిరెడ్డి

వైసిపి రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం హిందూపురం పట్టణంలో పర్యటించనున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం రూరల్ మండలాల్లో పంచాయతీ సమీక్షలు మంత్రి నిర్వహించారు. పట్టణంలోని మొత్తం 38 వార్డులకు గాను 7 చోట్ల సభలు నిర్వహించేందుకు ఆ పార్టీ నాయకులు ఏర్పాటు పూర్తి చేశారు. ఐదారు వార్డులకు కలిపి ఒక చోట ఈ సభలు నిర్వహిస్తారు. మొదటగా మేళాపురం క్రాస్‌లో సభ వుంది. ఆ తరువాత కెవిఆర్ ఫంక్షన్‌హాల్, చర్చిగ్రౌండ్, సూగూరు శ్రీఆంజనేయస్వామి దేవాలయం వద్ద, రహమత్‌పురం, వైసిపి కార్యాలయం, శ్రీవాసవి ధర్మశాలలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

పట్టణంలోని టీచర్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅచలేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి హిందూపురం ప్రజలు కిరికెర శ్రీఅయ్యప్ప స్వామి ఆలయం గురుస్వామి శ్రీనివాసులు శుక్రవారం 50 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గురుస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.



విరాళం అందచేస్తున్న శ్రీనివాసులు

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



భూమిపూజ చేస్తున్న దీపిక

హిందూపురం మున్సిపాలిటీ రెండవ వార్డు చౌడేశ్వరికాలనీలో శుక్రవారం కమ్యూనిటీ భవన నిర్మాణానికి హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పాలనలోనే బిసిల అభివృద్ధి

**- బిసిలకు వైఎస్ జగన్ చేసింది ఏమి లేదు**

**- జయహో బిసి కార్యక్రమంలో టిడిపి నాయకులు**

**లేపాక్షి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు రంగయ్య



హాజరైన టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ పాలనలో బిసిల అభివృద్ధి సాధ్యమైందని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షిలో జయహో బిసి కార్యక్రమం జరిగింది. టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో లేపాక్షిలోని అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహం నుండి ఆర్‌జిహెచ్ ఫంక్షన్‌హాల్ వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు రంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పాలనలోనే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఎన్‌టి రామారావు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే తెలుగుదేశం పార్టీ సంపూర్ణంగా అమలు చేసిందన్నారు. రాబోయే ఎన్నికలోల హిందూపురం ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు రంగయ్య మాట్లాడుతూ బిసిల ఐక్యత కోసమే జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. బిసిలు ఐక్యంగా వున్నప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు, కార్యకర్త ఇంటింట తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీకి ఎక్కడ రాజ్యాధికారి వస్తుందోనని ఎలాంటి కారణం లేకుండానే చంద్రబాబును అరెస్ట్ చేసి అతని ప్రతిష్టకు భంగం కలిగించిన వైసిపి నాయకులను రాబోయే ఎన్నికల్లో మట్టి కరిపించి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఉన్నత వర్గాల వారు రాజ్యం ఏలితే తెలుగుదేశం పాలనలో బిసిలకు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు, బేవనహళ్లి ఆనంద్, కొల్లకుంట అంజనప్ప, రామాంజనమ్మ, సిరివారం కిష్టప్ప, పాండురంగప్ప, కిరికెర రాము, ఆనంద్‌కుమార్, పరిమళ, శివశంకర్, వెంకటాపురం అభి, జనసేన నాయకులు లోకేష్, బాలాజీ, తెలుగుదేశం, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రాలేదని వ్యక్తి ఆత్మహత్య

**శెట్టూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మృతుని ఫైల్‌ఫోటో

మండలంలోని లక్ష్మంపల్లి పంచాయితీ ఎర్రబోరె పల్లి గ్రామానికి చెందిన వడ్డే జైమర్రిస్వామి (28) తన తోటలో మామిడి చెట్టుకి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి సోదరుడు తెలిపిన వివరాల మేరకు మృతుడు కర్ణాటకలోని గుండార్లపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మను గత 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి నిత్య, తేజ అనే పిల్లలు కలరు. మృతుడి భార్య రెండు సంవత్సరాల క్రితమే తన పుట్టింటికి పిల్లలతోపాటు వెళ్లి అక్కడే ఉంది మృతుడు ఊర్లో పెద్ద మనుషుల ద్వారా చాలాసార్లు పంచాయితీ చేసినా కూడా తన భార్య కాపురానికి రాకపోవడంతో మనస్థాపం, చెందిన మరిస్వామి, తన తోటలోని మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న హనుమన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు శెట్టూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సర్వసభ్య సమావేశంకు పలువురు అధికారులు డుమ్మా

**-అధికారులు రాకకోసం గంట అలస్యంగా సమావేశం**

**బ్రహ్మసముద్రం పిబ్రవరి 02 ప్రభాతవార్త,**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సాదారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు పలువురు అధికారులు డుమ్మా కొట్టగా అధికారుల రాకకోసం సభ్యులు గంట ఎదురు చూసి అలస్యంగా సమావేశం నిర్వహించారు. జాతీయ ఉపాదిహామి పథకం పిబ్రవరి 02 2006లో బండ్లపల్లిలో ప్రారంభించి 18 సంవత్సరాలు పూర్తిచేసుకొని 19వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏపిఓ అవినాష్, ఎంపిడీఓ దాసానాయక్, ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయక్, సర్పంచ్‌లు, ఎంపిటీసీలతో కేక్‌కట్‌చేశారు అనంతరం మండలఅభివృద్ధిపై చర్చావేదికలో ఐసిడియస్ సీడిపిఓ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులకు కిశోరబాలికలకు పౌష్టికాహారం అందిస్తున్నామని అంగన్‌వాడి కార్యకర్తల సమ్మెకారణంగా 40 రోజులు పౌష్టికాహారం అలస్యంగా అందించామని అన్నారు. బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమంద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు ప్రతిఒక్కరు బాల్యవివాహాలను అరికట్టడంలో సహకరించాలని అన్నారు. అనంతరం ఏఓసరితమాట్లాడుతూ ఈ సంవత్సరం కరీఫ్ సీజన్‌లో అత్యల్పవర్షపాతం నమోదుతో రైతులువేసిన పంటనష్టం వాటిల్లిందని పరిహారంగా ఇన్‌పుడ్ సబ్సిడీకోసం మండల వ్యాప్తంగా 6773 మంది రైతులు పంటలువేసి నష్టపోయినట్టు ప్రభుత్వంకు పంపామని సభకు తెలిపారు. అనంతరం ఏపిఓ అవినాష్ మాట్లాడుతూ ఉపాదిహామి పథకం ద్వారా పశువుల షెడ్‌లు మండలానికి 50 ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు దీని కోసం 140 అప్లికేషన్‌లు వచ్చినట్టు తెలిపారు మిగిలినవారిని పరిగణంలోకి తీసుకొని మరిన్ని పజూరుకు ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్ళినట్టుతెలిపారు. అనంతరం ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు మాట్లాడుతూ 15 పైనాన్స్ కింద నిధులు మంజూరు అయినట్టు వాటిని తాగునీటి అవసరాలు ఇతరత్ర వాటికి ఉమయోగించాలని అన్నారు. సర్పంచ్‌లకు ఒక సంవత్సరంకుగాను వారికి జీతాలు 36వేలు వచ్చాయని అన్నారు. అనంతరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ గ్రామాలలో వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధిపై చర్చావేదికకు అదికారులు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు మండల అభివృద్ధిపై అధికారులు సభ్యులు చర్చావేదికలో సభ్యులుఅడిగిన ప్రశ్నలకు సమాదానం చెప్పి మండల అభివృద్ధిపై సభ్యుల సలహాలు తీసుకొని సభ్యులు చెప్పినవాటిని ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంకు అధికారులు, ఎంపిటీసిలు, సర్పంచ్‌లు పంఛాయితీకార్యదర్శులు పాల్గోన్నారు.



ఉపాదిహామి ప్రారంభోత్సవ దినం సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

## కన్న వాల్లకి కన్నీరు మిగిల్చిన అక్కా చెల్లెళ్లు

**శెట్టూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మృతి చెందిన అక్కా చెల్లెళ్లు

మండలంలోని యాటకల్లు పంచాయితీ పరిధిలోని యాటకల్లు గ్రామంలో శుక్రవారం జరిగిన సంఘటన మండల ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. చాకలి నారాయణస్వామి, సరస్వతి, దంపతులకు జ్యోతి (20), రూపా (18) వీరు ఇద్దరు అనంతపురంలోని శ్రీసాయి కాలేజ్‌లో బీకాం కంప్యూటర్స్ చదువుతున్నారు. ఇద్దరు కూతుళ్లను తల్లిదండ్రులు గారాబంగా పెంచి వారికి ఎటువంటి లోటు లేకుండా ఉన్నత చదువులను జిల్లా కేంద్రంలో చదివిస్తూ ఉన్నారు. నాలుగైదు రోజులు సెలవు నిమిత్తం స్వగ్రామానికి విచ్చేసిన వీల్లు, అందరితోనూ ఎంతో అన్యోన్యంగా ఉంటూ సెలవు దినాలను గడపడానికి తమ తల్లిదండ్రుల చెంతకు వచ్చిన వీళ్ల ఏం జరిగిందో ఏమో శుక్రవారం విగత జీవులుగా తమ నివాసంలో ఉరి తాళ్లకు వేలాడుతూ ఉ న్నారు. తల్లిదండ్రులు వేరే పని నిమిత్తం పక్కనే ఉన్న కుర్లపల్లి వెళ్లారు. అక్కడ తమ బంధువులు ఎవరు చనిపోతే ఆ కార్యానికి వెళ్లిన వీళ్ల వచ్చే సమయానికి తమ పిల్లల చేత నీళ్ల వేడి చేయమని చెబుదామని ఫోన్ చేస్తే ఎన్నిసార్లు చేసినా కూడా వారి నుంచి జవాబు దొరకలేదు. ఏమోలే ఫోన్ ఎక్కడైనా పెట్టారేమో అనుకొని మరొకసారి ఇది ప్రయత్నించినా కూడా వారి నుంచి జవాబు రాలేదు. నారాయణస్వామి తన మిత్రుడైన కొంత మందికి ఫోన్ చేసి తమ ఇంటి దగ్గరికి వెళ్లి తమ పిల్లలకు నీళ్ల వేడి చేయమని చెప్పమని తెలిపారు. సరలేని వాళ్ల ఇంటి దగ్గరికి వెళ్లే సరికి తలుపులు మూసి ఉండటం చూసి ఏమి తలుపులు మూసి ఉండాలి అని తెలుపులను తెరిస్తే అక్కడ, విగాథ జీవులుగా ఉన్న ఇద్దరు ఆడపిల్లలను చూసి కేకలు పెట్టారు. కేకలు విన్న చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూసేసరికి జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. వెంటనే గ్రామస్తులు తల్లిదండ్రులకు, పోలీస్ శాఖ వారికి సమయాచారం చేరవేశారు. ఉన్నత చదువులు చదివించి వారిని ఒక్క ఉన్నతస్థాయి ఉద్యోగులుగా చూడాలన్న తల్లిదండ్రుల ఆశలకు నీళ్ల చల్లి. ఉరితాడుకు తమ లక్ష్యాన్ని చూపించారు. ఆ అక్క చెల్లెలు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అర్థం నాదాలతో గ్రామం మొత్తం ఉలిక్కిపడింది. కళ్యాణదుర్గం డిఎస్పీ, అడిషనల్ ఎస్పీ సిఐ, బ్రహ్మసముద్రం ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తును ప్రారంభించారు.

## పిఎం విశ్వకర్మ యోజన సద్వినియోగం చేసుకోండి

**లేపాక్షి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

పిఎం విశ్మకర్మ యోజనకు ఈ నెల 10వతేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించినట్లు విశ్వకర్మ కో ఆర్డినేటర్ బద్రి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన నరేంద్రమోడి సారథ్యంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 18 రకాల చేతివృత్తి పనులు చేసే వారి కోసం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా 18 రకాల చేతివృత్తి పనులు చేసేవారికి లక్ష నుండి మూడు లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, పిఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## డ్రిప్ మందు తాగి 24 మేకలు మృతి

**శెట్టూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పశువైద్యశాఖ వైద్యులు

మండలంలోని మంగంపల్లిగ్రామానికి చెందిన ఎరిస్వామికి చెందిన మేకలు రోజులాగే బయటికి మేత కోసం తోలుకొని వెల్లాడు, మేత మేసిన తర్వాత తోటలో మేకలకు నీరు తాపాడు, నీటిలో డ్రిప్‌లో కలిసింది తెలియక నీరు తాపటంతో 24 మేకలు ఒక పహొట్టేలు చనిపోయాయి. జీవనాధారంగా ఉన్న మేకలన్ని చనిపోవటంతో ఎర్రిస్వామి కన్నీరు మున్నీరయ్యాడు, ప్రభుత్వం మానవత్వంతో స్పందించి ఆదుకావాలని కోరుతున్నాడు.

## ఎస్సైను సన్మానించిన వైసీపీ శ్రేణులు...

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



నూతన ఎస్సైని సన్మానిస్తున్న వైకాపా నాయకులు...

డి.హీరేహాళ్ మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై గురుప్రసాద్ రెడ్డి ని వైకాపా నాయకులు సన్మానించారు. శుక్రవారం నూతన ఎస్సై డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్లో విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఆయన యాడికి పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీ పై డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్లో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా వైకాపా జిల్లా మైనార్టీ కార్యదర్శి ముల్లా ఖాసీంపీర, విద్యాకమిటి ఛైర్మెన్ తొండే వెంకటేశులు, వైకాపా నాయకుడు సింగాడి మంజునాథ ఎస్సైను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు.

## కాలవ పర్యటనను జయప్రదం చేయండి...

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ హనుమంతరెడ్డి...

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు శనివారం హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామంలో మన కోసం మన శీనన్న కార్యక్రమానికి వస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలలో పేర్కొన్నారు. ముందుగా ఓబుళాపురం చెక్‌పోస్టు నుండి ఓబుళాపురం దాక నిర్వహించనున్న బైక్ ర్యాలీలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాలవ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో ఓబుళాపురం గ్రామానికి చెందిన 150వైసీపీ కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## చౌడేశ్వరి దేవి జాతరకు హాజరైన మాదినేని ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రూరల్ మండలం, మల్లిపల్లి గ్రామ దేవత శ్రీచౌడేశ్వరి జాతర మహోత్సవం సందర్భంగా దేవాలయం అర్చకులు, గ్రామ ప్రజలు, తెదేపా నాయకులు ఆహ్వానం మేరకు చౌడేశ్వరి దేవి అనుగ్రహంతో సర్వదోషాలు తొలగి చల్లని చూపులతో సకల శుభాలు నియోజకవర్గ ప్రజలకు ఆ దేవత చేకూర్చాలని కోరుకుంటూ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం సహాయఖజానా అధికారిణి విమలదేవి సేవలు చిరస్మరణీయం

**- జిల్లా ఖజానా, లెక్కల శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరళ విజయకుమారి**

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



అసిస్టెంట్ ట్రెజరి అధికారిణి విమలదేవిని సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం అసిస్టెంట్ ట్రెజరి అధికారిణి విమలదేవి రిటైర్‌మెంట్ కార్యక్రమం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించడం జరిగింది. అధ్యక్షులుగా జిల్లా ఖజానా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఫరూక్ అహ్మద్, వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ సరళ విజయ్‌కుమార్ ఖజానా ఉద్యోగుల సంఘ రాష్ట్ర సహాఅధ్యక్షులు పెనుబోలు శంకర్‌నారాయణ, జిల్లా ఖజానా ఉద్యోగుల సంఘ కార్యనిర్వహక కార్యదర్శి చల్లా కిషోర్ చౌదరి, రాష్ట్ర ఎన్‌జిఓ ఉపాధ్యక్షులు జె.మాధవ్, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, పెన్షనర్స్ అసోషియేషన్ కార్యదర్శి తిప్పేస్వామి, అంజినప్ప, ఎటిఓ సరస్వతి, ఎస్‌టిఓలు అమర్‌నాథ్‌రెడ్డి, సురేష్, అనంతయ్య, నాగేంద్రబాబు, దంపెట్ల శ్రీనివాసులు, శ్రీ నివాస్‌రావు, జీలాన్, శబానా, శ్యామ్‌లత, భువనేశ్వరి, చెన్నారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొని ఆమె సేసవలు కొనియాడారు. అనంతరం ఘనంగా సన్మానం చేశారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి....

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



విద్యుత్ ఘాతంతో మృతి చెందిన ఆవు

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి చెందడంతో మహిళా రైతుకు నష్టం వాటిల్లింది. శుక్రవారం డి.హీరేహాళ్ మండలంలోని హెచ్‌ఎస్ తాండా గ్రామం మహిళా రైతు వి.మంగిబాయికి చెందిన ఆవు విద్యుత్ ఘాథంతంకు గురై మరణించింది. రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్, బాధిత మహిళ రైతు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలోని తోటకు మేతకు వెళ్లిన ఆవు విద్యుత్ ఘాథంతో మృతి చెందిన ఘటనతో రూ.20వేలు దాక నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పశువైద్యాధికారి ఘటన స్థలాన్ని సందర్శించి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

## తహాసీల్దార్ కి ఘన విడ్కోలు...

**కణేకల్లు, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



తహాసీల్దార్‌ను ఘనంగా సన్మానిస్తున్న సిబ్బంది...

మండల తహాసీల్దార్ రజాక్ వలీని సాధారణ ఎన్నికల్లో భాగంగా కర్నూలు జిల్లాకు బదిలీ కావడంతో కణేకల్లు తహాసీల్దార్ కార్యాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు శుక్రవారం తహాసీల్దార్ రజాక్‌వలీని శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహాసీల్దార్ రజాక్‌వలీ మాట్లాడుతూ ఉద్యోగరిత్యా కణేకల్లు వచ్చినప్పుడు నుంచి నాకు సహకరించిన తోటి సిబ్బందికి, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిదురుకుంతంలో ఇంటింటికి మెట్టు కార్యక్రమం...

**కణేకల్లు, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

మండల పరిధిలోని బిదురుకుంతం గ్రామంలో నాల్గవరోజు ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఏపిఐఐసి ఛైర్మెన్, వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కుమారుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి. ఈ మేరకు శుక్రవారం ఆయనకు గ్రామంలోని ప్రజలు మేళ తాళాలతో, తప్పట్లతో స్వాగతం పలికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మెట్టు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మరోసారి వైసీపీకి అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ రోజు ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయంటే వాలంటరీ వ్యవస్థ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. గతంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే జన్మభూమి కమిటిలు చుట్టూ మనం తిరిగే వాల్లమని, ఇప్పుడు సంక్షేమ పథకాలు అందాలంటే ప్రజల చుట్టు వాలంటరీ తిరుగుతూ అందిస్తున్నారని ఇది జగన్‌మోహన్‌రెడ్డి ఘనత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, కణేకల్లు మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి, సర్పంచ్ హనుమంతప్ప, ఎర్రిస్వామి, లోకేష్, వైస్ సర్పంచ్ బసవరాజు, మాజీసర్పంచ్ బ్రహ్మయ్య, కణేకల్లు క్రాస్ కేశవరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హనుమంతరావు, ఆది సద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, సాదత్, గంగలాపురం ముత్తు, వైయస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం భూమి ఆక్రమణపై బిజెపి ఫిర్యాదు....

**రాయదుర్గం, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**



ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు...

పట్టణ పరిధిలోని సిద్దేశ్వర కాలనీలో శ్రీమైలార లింగేశ్వర స్వామి దేవాలయం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని ప్లాట్లు వేశారని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బిజెపి నాయకురాలు వసుంధరదేవి, అంబోజిరావు ఆధ్వర్యంలో కమీషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దేశ్వర కాలనీ పక్కన ఉన్న 128సర్వే నెంబర్లో దేవాలయం అభివృద్ధి కోసం 10సెట్లు భూమిని అప్పటి తహాసీల్దార్ హక్కు పత్రం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. దీంతో పాటు రాయదుర్గం పట్టణం నుండి సిద్దుల కొండకు పోవుదారిని కూడా వారు ఆక్రమించి ప్లాట్లు వేసి విక్రయిస్తున్నట్లు వారు ఆరోపించారు. కావున వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని, దేవాలయంకు ఇచ్చిన భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కమీషనర్‌కు, తహాసీల్దార్‌కు వారు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గోవిందు, అజ్జప్ప, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేపులపర్తి సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించిన చెలిమేపల్లి,వేపులపర్తి రైతులు

**బ్రహ్మసముద్రం పిబ్రవరి 02 ప్రభాతవార్త,**

మండలంలోని వేపులపర్తిలోవున్న సబ్‌స్టేషన్‌వద్ద వేపులపర్తి, చెలిమేపల్లి రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. రైతులకు సకాలంలో త్రీఫెస్ కరెంట్ ఇవ్వడంలేదని త్రీఫెస్ సప్లేలో అంతరాయంలో ఇష్టం వచ్చినట్టు కరెంట్ ఇస్తున్నారని సబ్‌స్టేషన్ వద్ద టెంట్ వేసుకొని సబ్‌స్టేషన్‌లో కరెంట్ సప్లే తీయించి ధర్నా నిర్వహించారు. గత వారం రోజులుగా అంతరాయం వలన వేసిన పంటలు ఎండుతున్నాయని అన్నారు. ఏఈ బాలచందర్ రైతులతో మాట్లాడి సబ్‌స్టేషన్‌లో ఫీడర్‌లు ఎక్కువగా వుండటంవలన కరెంట్ ఇవ్వడంలో అంతరాయం జరిగిందని ఇకముందు ఇలా జరగకుండా చూస్తానని చెప్పడంతో రైతులు వెళ్ళిపోయారు.

## 50లక్షల నగదు స్వాధీనం...

**అనంతరం కణేకల్లు రైతు వంటూ అప్పగింత....**

**రాయదుర్గం, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:**

పట్టణ సమీపంలోని మొలకాల్మూరు రోడ్డు గాలిమారెమ్మ దేవాలయం వద్ద జాతీయ రహదారిపై కర్ణాటక నుండి రాయదుర్గంకు వస్తున్న ఒక వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రూ.50లక్షలు నగదు పోలీసులకు పట్టుబడింది. అనంతరం అర్బన్ సీఐ ప్రసాద్‌బాబు నగదును రాయదుర్గం తహాసీల్దార్‌కు అప్పగించారు. విచారణ చేయగా కణేకల్లుకు చెందిన రైతు తన వేరుశెనగ పంటకు సంబందించిన నగదని, వేరుశెనగను చెళ్ళికెరలో విక్రయించి రాయదుర్గంకు తీసుకువస్తుండగా పోలీసులకు దొరికినట్లు తెలిపారు. నగదును రైతుకు అప్పగించినట్లు సర్కిల్‌ఇనస్పెక్టర్ తెలిపారు.

## బిసిల హక్కులు వైసిపి ప్రభుత్వంలో ఆవిరి

**- ఎక్కడ చూసినా అక్రమ కేసులు, రాజకీయ వేధింపులు - టిడిపితోనే బిసిల అభివృద్ధి - పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమిద్దె రంగయ్య**

**చిలమత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



ఐక్యతతో విజయం సాధిస్తామంటూ ధీమాతో బిసి నేతలు

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు రక్షణ కరువైందని ఎక్కడ అభివృద్ధిపై ప్రశ్నించినా కేసులు నమోదు చేసి బెదిరింపులకు గురిచేయడం పరిపాటిగా మారిందని టిడిపి బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కుంటిమిద్దె రంగయ్య అన్నారు. బిసి అభివృద్ధి, అభ్యోన్నతికి కేవలం టిడిపి ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, జరుగుతుందన్నారు. ఒక్కో కులానికి ఒక్కో డైరెక్టర్‌ను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయా కులాల అభివృద్ధి కోసం ఎటువంటి నిధులు కేటాయించలేదన్నారు. అదే తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు కార్పోరేషన్‌లు వచ్చేవని ఇప్పుడు అవికూడా లేవన్నారు. బిసిల



హాజరైన పార్టీ కార్యకర్తలు

పక్షపాతిగా వున్న టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే బిసిలు అభివృద్ధి చెందుతారన్నారు. బిసిలు అందరూ ఏకతాటిపైకి వచ్చి టిడిపి పార్టీని గెలిపించాలన్నారు. జనసేన పార్టీ కూడా చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ మద్దతు ప్రకటించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు బాలాజీ, బేవనహళ్లి ఆనంద్, వడ్డి వెంకట్, అంజినప్ప, నందీశప్ప, బేకరి గంగాధర్, లక్ష్మినరసప్ప, జనసేన నాయకులు చిన్నా ప్రవీణ్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సంసిద్ స్కూల్‌ను బార్‌గా మార్చినా పట్టించుకోని విద్యాశాఖ

### - మేనేజ్‌మెంట్‌పై కేసు నమోదు చేయాలి - ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అనంతపురం నగర శివారులోని సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్, ఆర్జెడి స్పందించాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు రమణయ్య, కుళ్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ.. అనంతపురం నగర శివారులో ఉన్న సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సంఘటన జరిగి దాదాపు వారం రోజులు కావస్తున్నా విద్యాశాఖ అధికారులు స్పందించలేదని మండి పడ్డారు. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసి విద్యార్థులకు చదువు నేర్పించడానికి లేక విద్యార్థులను చావబాదడానికి చేర్పించారని ప్రశ్నించారు. స్కూల్‌ను ఒక బారు కేంద్రంగా మార్చి ప్రతి రోజు మద్యం సేవిస్తూ విద్యార్థులను తనకు ఇష్టాను సారంగా కొట్టడం జరిగిందన్నారు. డిప్యూటీ డీఈఓ ఎంక్వైయిరీ చేసినప్పుడు విద్యార్థులు తమ బాధను పూర్తిగా తెలియజేశ్యారని తెలిపారు. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసే దానిపై ఉన్న శ్రద్ధ విద్యార్థులు పడుతున్న బాధలు మీద ఎందుకు లేదని మండి పడ్డారు. ఒకే భవనంలో అమ్మాయిలు, అబ్బాయిల వసతి గృమం నిర్వహిస్తున్న జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ వసతి గృహానికి పర్మిషన్ లేదని తెలిపారు. తక్షణమే సంసిద్‌లో జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ ఆర్జెడి స్పందించి సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపును రద్దు చేసి, ప్రిన్సిపాల్ మేనేజ్ మెంట్‌పై క్రిమినల్‌కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ నాయకులు ఉమా మహేష్, వంశీ, మంజునాథ్, రారాజు, హరికృష్ణ, విశ్వనాథ్, ఎస్ఎఫ్ఃఐ నాయకులు, సిద్దు గిరిభీమేష్, సోము తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

## అంకెల గారడీతో అనంతపురం అర్బన్ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న ఎమ్మెల్యే అనంత

### - జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం 9వ డివిజన్ భవానినగర్‌లో పర్యటించి ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికి వైసిపి కార్యక్రమాన్ని 9వ డివిజన్ భవానినగర్ నుండి ప్రారంభించి ఈ కాలనీలో ఎనలేని అభివృద్ధి చేశామని కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని మీడియా ముఖంగా అపద్దపు మాటలు చెప్పారని కానీ మేము ప్రస్తుతం ఇదే భవానినగర్ 9వ డివిజన్‌లో పర్యటిస్తుంటే ఎమ్మెల్యే చెప్పిన మాటలకు ఇక్కడ వాస్తవ పరిస్థితులకు పొంతనలేకుండా వుందన్నారు. ఇక్కడి మహిళలు తమకు రహదారులు లేవని, మురుగుకాలువలు దయనీయంగా వున్నాయని వీధిదీపాలు లేవని ఇంటి పట్టాలు పేరుకే ఇచ్చారని కానీ అవి ఏ స్థితిలో వున్నాయో ఎక్కడ వున్నాయో వారికి ఇప్పటికి తెలియని పరిస్థితిలో వున్నారని ఈ విధంగా భవానినగర్ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే అనంత కోట్ల రూపాయల చేశామని అర్బన్ ప్రజలను అంకెల గారె డీతో మోసం చేస్తున్నారని కావునా ప్రజలు జనసేన, టిడిపి పార్టీలకు ఓటు వేయాలని ఆమె తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, స్థానిక డివిజన్ నాయకులు మంజునాథ్, భవాని, సాయి, వీర మహిళలు కళ్యాణి, సుమలత, గురులక్ష్మి, సరోజమ్మ, సానియా, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.



2. సమస్యలు తెలుసుకుంటున్న పెండ్యాల శ్రీలత

## ఎంపిడిఓ సేవలు అమోఘం - ఎంపిపి భోగాతి మురళీమోహనరెడ్డి

పామిడి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పామిడి మండల ఎంపిడిఓగా ప్రభాకర్ అందించిన సేవలు అమోఘం అని ఎంపిపి భోగాతి మురళీమోహనరెడ్డి కొనియాడారు. పామిడిలో ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తూ సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా కడప జిల్లాకు వెళ్లున్న ప్రభాకర్‌ను శుక్రవారం ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మురళీమో హ నరెడ్డి మాట్లా డుతూ ఉద్యోగిగా బదలీలు సాధారణమే అయినప్పటికి నిబద్ధతతో ముం దుకె ళ్లున్న ఎంపిడిఓ ప్రభాకర్ ఇక్కడ విధుల నుండి దిలీవ్ అవుతుం డటం బాధాకరమన్నారు. ఎంపిడిఓగా విధులు అంకిత భావంతో నిర్వహిస్తూ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను, ప్రజలను సమ న్వయం చేసుకుంటూనే మండలాన్ని అభివీద్ధి పథంలో నడిపంచారని కొని యాడారు. సిపి రాజశేఖ ర్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వైసీపీ రూరల్ పట్టణ కన్వీనర్లు పాళ్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, కాసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సమస్య ఎదైనా అది నాదేనని భావిస్తూ పరిష్కారానికి తన వంతు కృషి చేయడం మనందరం ఒక్కటేనంటూ ప్రజల సమస్యలపై ఎప్ప టికప్పుడు స్పందించే మంచి మనసున్న ఎంపిడిఓ ప్రభాకర్ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. బదలీపై వెళ్లుతున్న ఎంపిడిఓ మాట్లాడుతూ నాకు ఉద్యోగరీత్యా పామిడితో అనుభంధం ఏర్పాడిందని తెలియజేస్తూ కొన్నేళ్లుగా ఎంపిడిఓగా ఇక్కడ విధులు నిర్వాహిస్తూనే సార్వత్రిక ఎన్నికల బదలీల్లో కడప జిల్లాకు వెళ్ళడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ శశికళ, వైస్ ఎంపిపి కాయల మహేష్, జేసిఎస్ కన్వీనర్ ఎన్నార్రై కుమార్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు మజ్జిగ రాజశేఖర్, సర్పంచులు నారాయణస్వామి, ముత్యాలరెడ్డి, నాగేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, నక్కా ఓబులేసు, వెంకట రామిరెడ్డి, బెల్లాల రమణారెడ్డి, భయపరెడ్డి, వెంకటేసు నాయక్, దామోదర్‌రెడ్డి, తలారి నరసింహ, చంద్రశేఖర్‌రెడ్డి, బద్రినాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాతున్న ఎంపిపి భోగాతి మురళీమోహనరెడ్డి



ఎంపిడిఓను సన్మానిస్తున్న దృశ్యం

## జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం - జనసేన అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ డివిజన్ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం నగరంలోని నామ్‌నగర్ కార్యాలయంలో 11 నుండి 30 డివిజన్లలో నాయకులు, సాయంత్రం 31 నుండి 50 డివిజన్ల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. డివిజన్ స్థాయిలో అవసరమైన ప్రాంతాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఎల్లవేళలా అందుబాటులో వుంటానన్నారు. ఎన్నికల్లో జనసేన గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కార్యోన్ముఖలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, నగర ఉపాధ్యక్షులు సదానందం, గండి శ్రీనివాసులు (సీనియర్ అడ్వ కేట్) జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, ఏసిఎఫ్ వ్యవస్థా పకులు నేత్ర శ్రీనివాసులు, చిరంజీవి యువత వైస్‌ప్రెసిడెంట్ షామీ ర్‌బాషా, సురేష్, నగర ప్రధాన కార్యదర్శులు హుస్సేన్, దరాజ్‌బాషా, నగర కార్య దర్శులు కుమ్మర మురళి, రాజేష్‌కన్నా, అంజి, కేశవ, వీర మహిళలు దాసరి సరిత, మంజుల, నాయకులు నజీర్, డాలర్ మధు, సల్మాన్, హిద్దు, విజయ రాయల్, నజీమ్, సాయి, రామ్మోహన్, వంశీ, షఫీ, అబ్బు, వంశీ, షెక్ష, రాఘవ, రమేష్, రాజావర్ధన్, శివ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిసి వరుణ్

## హాస్టల్‌లోని ప్రతి విద్యార్థి పాస్ అవ్వాలి - బీసీ హాస్టల్ వార్డెన్లకు డీడీ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

నగరంలో రాంనగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పక్కన ఉన్న బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్లో శుక్రవారం జిల్లాలోని బీసీ హాస్టల్ వార్డెన్లతో డీడీ ఖుష్బూ కొఠారి సమావేశం నిర్వహించారు. ప్రతి హాస్టల్లో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు ఎంత మంది ఉన్నారని, విద్యార్థులు పాస్ కావడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ...జిల్లాలోని బీసీ హాస్టల్లో పేద విద్యార్థులే చదువుతున్నారని, అందువలన విద్యార్థులను సొంత బిడ్డలుగా చూసుకోవాలన్నారు. మార్చిలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని, ఈ పరీక్షల్లో హాస్టల్లో టెన్త్, ఇంటర్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యూటర్లను ఏర్పాటు చేసుకోవాలని, వార్డెన్లు వెనుక బడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలన్నారు. ప్రతి వార్డెన్‌కి దాదాపు 30 ఏళ్ల సర్వీసు ఉందని, ఆ సర్వీసు అనుభవంతో విద్యార్థులను పాస్ చేయించాలన్నారు. హాస్టల్లో నీళ్ళు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. కొన్ని చోట్ల వర్కర్లు వార్డెన్ల మాట వినడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి ఉద్యోగాన్ని కరెక్ట్‌గా చేసుకోవాలన్నారు. మంచి ఆలోచ నతో ఉండాలన్నారు. అందరూ బాగా పనిచేసి హాస్టల్లో ప్రతి ఇం టన్, టెన్త్ విద్యార్థులు మంచి మార్కులతో పాస్ అయ్యేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. అనంతరం గత నెల జనవరి 26న రిపబ్లిక్ దే జిల్లా స్థాయి వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా బీసీ వేల్ఫేర్ డీడీ, తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవో రంగమ్మ, కణేకల్లు బీసీ హాస్టల్ వార్డెన్ కుళ్ళాయ ప్ప, డీడీ ఆఫీసు క్లర్క్ ఉత్తమ అవా ర్డులు అం దుకున్న సందర్భంగా వార్డెన్లు అందరూ కలిసి సన్మానించారు. అలాగే బీసీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మస్తాన్‌ను కూడా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో బీసీ వేల్ఫేర్ జిల్లా కార్యాలయం పర్యవేక్షకులు నాగరత్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీడీ ఖుష్బూ కొఠారి

## వెస్ట్ నర్సాపురంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

శింగనమల,

ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామంలో శుక్రవారం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడుల ఆధ్వర్యంలో 3, 4 క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బండి పరుశు రామ్ ఇంటిలో యూనిట్, బూత్ ఇన్ చార్జ్‌లు, టిడిపి కుటుంబ సభ్యులతో ఇంటిగ్రేట్ శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు శిక్షకుడుగా బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ హాజరై రానున్న 70 రోజుల్లో పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పథకాల వివరణ, రిజిస్ట్రేషన్ , ఓటరు వెరిఫికేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, బండి బాలరాజు, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బండి పరుశు రామ్, బెస్తనారాయణస్వామి, కాయల సురేష్, ప్రసాద్ నాయక్, వడ్డే పవన్, మల్లికార్జున, ఆ పారీ టనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దండు శ్రీనివాసులు

## నూతన సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి



సచివాలయ భవన శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తనకల్లు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలసముద్రం నందు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి, సర్పంచ్ సుజాతమ్మల చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాద యాత్రలో అందించిన ప్రజా విన్న పాలను దృష్టిలో ఉంచుకొని వాటన్నిటినీ అమలుపరిచేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ లను తీసుకువచ్చారన్నారు. ఈ వ్యవస్థల ద్వారా ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని కూడా ఇంటి వద్దకే అంందజేసేందుకు వీలుగా వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. ఈ వ్యవస్థల ద్వారా దాదాపు 4లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించార న్నారు. ఈ వ్యవస్థల ద్వారా కుల, మత, వర్గం, పార్టీ అనే బేధం లేకుండా కేవలం అర్హతే ప్రామా ణికంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూ ధన్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, పొలం సిద్దారెడ్డి, మైనార్టీ నాయ కులు బావా ఫక్రుద్దీన్, ఇంటికి వెంకటరమణ, రహంతుల్లా, శ్రీరాములు, గౌస్‌పీర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ రాందేశాయిఎడ్డి, చిదానందరెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT HYDERABAD**
**O.A. No. 23 of 2023**

Between:
**Union Bank of India**
(Erstwhile Corporation Bank),
Beluguppa Branch, Ananthapur
District -515741 ....**Applicant**
AND
**P. Gopal Reddy and others** ....**Defendants**

To,
**1. Nanjundappa,** S/o. Not known to Applicant, Aged about Major, Occ: Cultivation, R/o. Ankampalli, Beluguppa Mandal, Anantapur District, A.P. ...**Defendant No.2**

Whereas, **O.A.No.23 of 2023** was listed before Hon'ble Presiding Officer on **28-02-2024.**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for Recovery of debts of **Rs.63,37,320.31ps** (application along with copies of documents etc., annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.

(ii) To disclose particulars of properties or asset otherthen properties and assets specified by the applicant under serial number 3A of the original application.

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and appear before Hon'ble Registrar on **28-02-2024 at 10.30 A.M.** failing which the application shall be heard decided in your absence.

*Given under my hand and seal of the tribunal on this date of **12th January 2024.***

**Signature of the Authorised Officer to issue Summons**

**M/s. DYUMANI & Co.,**
**Advocates & Solicitors**
Flat No.A-407, Mathrusri Apts.,
3-5-873, Hyderguda, Hyderabad-29
Fax & Phone: 23234894
**Cell: 9393009284**

## తరిమెలలో నూతన సిపిఐ గ్రామ కమిటీ ఏర్పాటు

శింగనమల,

ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల, కల్లుమడి గ్రామాల్లో శుక్రవారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఐని బలోపేతం చేసేందుకు నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, దుబ్బన్న, దైవత్వం, రామసు బ్బారెడ్డి, మసూద్‌వలి, ఆచారి, సుంకన్న, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ కార్యదర్శి నారాయణస్వామి

## నాలుగేళ్లు దాటాక...కేసు నమోదు..!

### ః ముగ్గురు తహసీల్దార్లు ఆదేశించినా మొగ్గుచూపని పోలీసులు ః ఎట్టకేలకు ముగ్గిరిపై శుక్రవారం కేసు నమోదు

యాడికి (తాడిపత్రి), ఫిబ్రవరి2, ప్రభాతవార్తః యాడికి మండలం చందన లక్ష్మంపల్లిలో నాలుగేళ్లకు పైగా నలుగుతున్న శ్మశానవాటిక కాలిబాట సమస్యకు సంబంధించి ముగ్గురు వ్యక్తులపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. 2019లో అప్పటి తహసీల్దార్ అంజనాదేవి జారీ చేసిన ఉత్తర్వుల మేరకు శ్మశానవాటిక కాలిబాటను ఆటంకపరచడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కేసు నమోదు చేయాలంటూ అదే ఏడాది బదిలీపై వచ్చిన తహసీల్దార్ భాస్కర్‌బాబు 2019 నవంబరులో పోలీసులకు ఆదేశాలిచ్చారు. అయితే అప్పటి పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో శ్మశానవాటిక కాలిబాట సమస్య పునరావృతమవుతూనే ఉంది. దీంతో బాధితులు మరోసారి ఉన్నతాధికారులను సంప్రదించడంతో మండల ఎగ్జి క్యూటివ్ మెజిస్ట్రేట్, తహసీల్దార్ అలెగ్జాండర్ 2023 జూన్‌లో బాధ్యులపై కేసు నమో దు చేయాలంటూ ఆదేశాలిచ్చారు. అయినా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. ఇక విసుగు చెందిన బాధితులు ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను ఆశ్రయించారు. ఈ శ్మశానవాటిక సమస్యపై వాదనలు వినడానికి కమిషన్ ఎదుట జనవరి 23న హాజరు కావాలని యాడికి తహసీల్దార్, గుంతకల్లు ఆర్డీవో, తాడిపత్రి డీఎస్పీలను ఎస్సీ కమిషన్ చైర్మన్ జనవరి 19న ఆదేశించారు. దీంతో గత నెల 18న ఇన్‌ఛార్జి తహసీల్దార్ రాజ్‌కుమార్ కూడా ఆటంక పరులపై కేసు నమోదు చేయాలని ఇచ్చిన ఆదేశాలను, బాధితుల ఫిర్యా దును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు కేసు నమో దు చేశారు. నిందితులు రామాంజులు రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డిల పైన ఎస్సీ ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు.



నలుగుతున్న శ్మశానవాటిక కాలిబాట సమస్య..!

## శింగనమల ఎంపిడిఓగా బివి.రమణ

శింగనమల,

ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల ఎంపిడిఓగా శుక్రవారం బివి.రమణ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూలు జిల్లా నుంచి బదిలీపై శింగనమలకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి కడపకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపిడిఓ బివి.రమణకు పూల బొకేను అందించి స్వాగతం తెలిపారు.



ఎంపిడిఓకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

## ఫ్రెండ్లీ పోలీస్‌గా ఎస్సై సత్యనారాయణ సేవలు మరువలేనివి

### - ముక్తకంఠంతో కొనియాడిన ప్రజలు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు

### - వీడ్కోలు సభలో ఎస్ఐ సత్యనారాయణకు గన సత్కారం

కూడేరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

.స్థానిక మండల కేంద్రంఒలని కూడేరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధి నిర్వాహణలో ఎంతో నిక్కచ్చిగా ఉండే ఎస్ఐ సత్యనారాయణ పలు సేవా కార్యక్రమాలు ద్వారా కూడా ప్రజాభిమానాన్ని చురగొన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతల సంరక్షణలో పటిష్టమైన చర్యలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో సున్నితమైన అంశాలైన మొహరం, వినాయక చవితి, ఆయా గ్రామాల జాతరలు, తిరునాళ్లు, రథోత్స వాల సమయంలో ఎలాంటి అల్లర్లకు అసాంఘీక కార్యకలాపాలకు తావు లేకుండా ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం. ముందస్తుగానే ఆయా గ్రామ పెద్దలతో సమావేశమై ఎలాంటి సంఘటనలకు తావు లేకుండాపై అధికారులకు తెలి యజేసి పటిష్ట చర్యలు తీసుకోగలిగారు. యువతతో మమేకమవుతూ ఆయా సందర్భాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిర్వచనం చెప్పారు. ఇక వీధి నిర్వహణ విషయానికొస్తే మండల వ్యాప్తంగా కర్ణాటక అక్రమ మద్యం వ్యాపారానికి కళ్లెం వేశారు. మట్కా, గ్యాంబ్లింగ్‌పై ఉక్కు పాదం మోపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చర్యలను విస్తృతంగా నిర్వ హించారు. రోడ్డు భద్రత ప్రమాణాల గురించి ప్రజలకు చైతన్య పరిచారు. గర్భిణీ స్త్రీలకు ప్రతినెల సొంత డబ్బులతో తన కుటుంబ సభ్యులతో కలిసి పౌష్టికాహారంతో కూడిన భోజన వసతి కల్పించారు.

ఓవైపు నిక్కచ్చి పోలీసుగా, మరోవైపు సేవా తత్పరుడుగా ఎస్ఐ సత్యనారాయణ పేరు తెచ్చుకున్నారు. కూడేరు పోలీస్‌స్టే షన్ అప్‌గ్రేడ్ కావడంతో ఆయన పరిగి మండలానికి రిలీప్ కావడ ంతో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయనను పలువురు ప్రజలు, ప్రజాప్ర తినిధులు వివిధ పార్టీల రాజ కీయ నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకు లు ఎంపిటిసి భర్త మం డల జనరల్ సెక్రెటరీ తోపు దుర్తి రామాంజి నేయు లు, జోడి లింగాల సంగమేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్‌దు ర్గం కిష్టప్ప, కోఆర్షన్ నెంబర్ సర్దార్ వలి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, ఆలయ కమిటీ మెంబర్ మెకానిక్ శంకర్‌రెడ్డి, ఎడమల ఈ శ్వర య్య, పార్టీ సీనియర్ నాయకులు కుమ్మర ఓలప్ప, స్కూల్ కమిటీ చైర్మన్ రాయదుర్గం ఓబుళపతి, రాజు, అలాగే వైఎస్ ఆర్‌సిపి మం డల జెసిఎస్ కన్వీనర్ దేవేంద్ర, సింగిల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, బోర్‌వెల్ ఏజెంట్ మరుట్ల రామాంజి నేయులు, సర ్పంచులు అరవకూరు మందా రామాంజి నేయులు, చంద్రశేఖర్ యాదవ్, ధనుంజయ, కరుట్లపల్లి సర్పంచు ఓబు లమ్మ, అక్కులప్ప, దళిత సంఘాల నాయకులు ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, వైఎస్‌ఆర్‌సిపి ఎస్సీ సెల్ నాయకులు అజయ్, పరమేష్, కల గళ్ల ముత్యాలు, సూర్యనారాయణ, కడదరగుంట ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్ సిబ్బంది ఎస్సై సత్యనారాయణకు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేసిన దృశ్యం



వీడ్కోలు సభలో పాల్గొన్న వైఎస్ ఆర్‌సిపి నాయకులు ప్రజా ప్రతినిధులు

## నూతన సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని టి.సదుం నందు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి, సర్పంచ్ సుజాతమ్మల చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి తన పాదయాత్రలో అందించిన ప్రజా విన్నపాలను దృష్టిలో ఉంచుకొని వాటన్నిటినీ అమలుపరి చేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలను తీసు కువచ్చారన్నారు. ఈ వ్యవస్థల ద్వారా ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని కూడా ఇంటి వద్దకే అంందజేసేందుకు వీలుగా వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. ఈ వ్యవస్థల ద్వారా దాదాపు 4లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించారన్నారు. ఈ వ్యవస్థల ద్వారా కుల, మత, వర్గం, పార్టీ అనే బేధం లేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఇదే సచివాలయం ద్వారా ఎంపిక చేసిన అర్హత కలిగిన లబ్ధిదారులకు డిబిటి ద్వారా రూ. 2లక్షల కోట్ల రూపాయలకు పైగా వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త చిన్నపరెడ్డి, ఎంపిటిసి మధురెడ్డి, కన్వీనర్ మదుసూధన్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే , సర్పంచ్

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
రీజనల్ కార్యాలయము, అనంతపురము

**బంగారు నగల వేలం ప్రకటన** వేలం తేది:08.02.2024

ముదిగుబ్బ బ్రాంచి

| క్రసం | ఖాతానెంబరు | ఖాతాదారుని పేరు | బరువు గ్రా॥ |
|---|---|---|---|
| 1. | 185416540005220 | వనగాని లక్ష్మినారాయణ, తండ్రి: వి. లక్ష్మన్న డోర్.నెం.1-1294, మాతయ్యచర్చి దగ్గర, ముదిగుబ్బ-515511 | 65.600 |
| 2. | 185416540003615 | వనగాని లక్ష్మినారాయణ, తండ్రి: వి. లక్ష్మన్న డోర్.నెం.1-1294, మాతయ్యచర్చి దగ్గర, ముదిగుబ్బ-515511 | 38.400 |
| 3. | 185416540004936 | ఆదిరెడ్డిగారి అమర్‌నాథ్‌రెడ్డి, తండ్రి:ఎ.నారాయణరెడ్డి డోర్.నెం.8-27ఎ,గంగిరెడ్డిపల్లి, ముదిగుబ్బ | 30.400 |
| 4. | 185416540004935 | ఆదిరెడ్డిగారి అమర్‌నాథ్‌రెడ్డి, తండ్రి:ఎ.నారాయణరెడ్డి డోర్.నెం.8-27ఎ,గంగిరెడ్డిపల్లి, ముదిగుబ్బ-515511 | 18.700 |
| 5. | 185416540004934 | ఆదిరెడ్డిగారి అమర్‌నాథ్‌రెడ్డి, తండ్రి:ఎ.నారాయణరెడ్డి డోర్.నెం.8-27ఎ,గంగిరెడ్డిపల్లి, ముదిగుబ్బ | 16.800 |
| | | బెళుగుప్ప బ్రాంచి | |
| 1. | 009526540001371 | జి. ఈశ్వరప్ప, తండ్రి:గొల్ల చిక్కన్న డోర్.నెం.1-97, బి.సి.కాలని, బి. రామసాగరము బెళుగుప్ప మండలము-515741 | 17.000 |
| | | గార్లదిన్నె బ్రాంచి | |
| 1. | 217016540002356 | చాకలి ప్రసాద్, తండ్రి: సి. చదంబరప్ప పి.కొత్తపల్లి గ్రా॥, పెనకచర్ల పంచాయితి గార్లదిన్నె మం॥515731 | 31.200 |

గమనిక: ఎటువంటి కారణం తెలుపకనే వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.వేలం నియమనిబంధనల కొరకు బ్రాంచి మేనేజర్లను సంప్రదించవలెను. వేలం తేది.08.02.2024 సా॥4.30 గం॥లకు

తేది: 01.02.2024

సం/- చీఫ్ మేనేజర్,
రీజనల్ ఆఫీస్, అనంతపురము

## ఏపి టీచర్స్ జేఏసి ఉమ్మడి జిల్లా కార్యవర్గం ఎ న్నిక

అనంతపురం న్యూటౌన్,

ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ జేఏసి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గం ఎన్నిక అయింది. జిల్లా చైర్మన్‌గా ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వి.ప్రభాకర్, ఉప ప్రధాన కార్యదర్శిలుగా ఎస్.నాగిరెడ్డి, బి.చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికా రిగా కె.పుల్లారెడ్డి, కో చైర్మన్లు వి.ఓబిరెడ్డి, జి.కృష్ణప్రసాద్, ఆర్.లస్కర్ నాయక్, కె.యల్లప్ప, వైస్ చైర్మన్లుగా ఎ.గోపాల్, సి.గోపాల్‌రెడ్డి, కె.కవిత, కె.బాబయ్య, సెక్రెటరీలుగా జి.వెంకటరమణప్ప, వైసీ.ప్రసాదరెడ్డి, ఎస్.కృష్ణకుమార్, పి.నాగేంద్రగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎంవి.శివారెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వాటిని సాధజంచడంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ జెఏసి కృషి చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగులకు మధ్యంతర భృతిని, 2003 డిఎస్సీకి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లి ంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





ఎన్.విష్ణువర్ధన్, వి.ప్రభాకర్

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

### - కారుణ్య నియామక పత్రాన్ని అందజేసిన మేయర్ వసీం

అనంతపురం,

ఫిబ్రవరి 02 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు వాహనం కిందపడి మృతి చెందిన సంగప్ప కుమార్తె వరలక్ష్మికి కారుణ్య నియామక పత్రాన్ని శుక్రవారం నగర మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ మేఘస్వరూప్, డిప్యూటి మేయర్లు వాసంతిసాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ నియామక ఉత్తర్వు కోసం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ప్రత్యేక చొరవ చూపించాడని, తమ పాలకవర్గ హయాంలో ఉద్యోగులకు, కార్మికులకు ఎల్లవేళలా అండగా వుంటామన్నారు. అదేవిధంగా గతంలో ఎన్నడూలేని విధంగా పారి శుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ, కార్పొరేటర్ సైపుల్లాబేగ్, వైసిపి నాయకులు నాగార్జునరెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కారుణ్య నియమక పత్రాన్ని అందజేస్తున్న మేయర్, కమిషనర్ తదితరులు

## నూతన రైతు భరోసా కేంద్రం ప్రారంభం

తనకల్లు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గొల్లవారిపల్లి నందు నూతనంగా నిర్మించిన రైతు భరోసాకేంద్రాన్ని శుక్రవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులుకు మంచి చేయాలన్న సదుద్దేశ్యంతో రైతు భరోసా కేంద్రాలని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందజేయడంతో పాటు పంటకు అవసరమైన మందులను పంటకోత అనంతరం గిట్టుబాటు ధరలను కల్పిస్తూ ధాన్య సేకరణను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారానే చేపట్టిందన్నారు. రైతు అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రైతాంగం తరుపున ధన్యవాదాలు తెలి పారు. మంచి భవనాలను నిర్మించిన కాంట్రాక్టర్‌ను మరియు ఇందుకు సహ కరించిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ మదుసూధన్‌రెడ్డి, బూత్ కన్వీనర్ హేమ శేఖర్‌రెడ్డి, చిదానందరెడ్డి, శ్రీనివాసనాయుడు, సర్పంచ్ పంచరత్నమ్మ, ఆసుపత్రి కమిటీచైర్మెన్ రాందేశాయిరెడ్డి, వినోద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కమిషనర్‌గా శ్రీహరిబాబు బాధ్యతలు స్వీకరణ

అనంతపురం,

ఫిబ్రవరి 02 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌గా పి.శ్రీహరిబాబు శుక్ర వారం బాధ్యతలు స్వీకరించాడు. అనంతరం ఈయన కమిషనర్ వై.మేఘస్వరూప్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నియామక నివేదికను అందజేశారు. ఇక్కడ పనిచేస్తున్న అదనపు కమిషనర్ రమణారెడ్డి పులివెందుల కమిషనర్‌గా బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే.



కమిషనర్‌కు అభినందనలు తెలియజేస్తున్న శ్రీహరిబాబు

04ATP02_04ATP02.qxd 02-02-2024 PM 11:10 Page 1



## సర్వేయర్ల ఇష్టారాజ్యం..!- పెచ్చు మీరుతున్న అక్రమాలు..!

**ః డబ్బులిస్తేనే గొలుసు తిరిగేది..!**

యాడికి(తాడిపత్రి),ఫిబ్రవరి2, ప్రభాతవార్తః యాడికి మండల పరిధిలోని భూములకు భారీగా ధరలు రావడంతో భూముల కొలతలకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి రెవెన్యూ విభాగంలో అక్రమాలు కూడా బాగా పెరిగిపోతున్నాయి. భూ సర్వేల కోసం సర్వేయర్లకు డిమాండ్ రావడంతో యాడికి మండలంలో వారు ఆడిందే ఆట..పాడిందే పాటగా పరిస్థితి మారింది. చేతిలో డబ్బులు పడితేనే పొలంలో గొలుసు తిరిగేదని, లేకపోతే అంతేగతి అని మండలంలోని పలువురు బాధితులు వాపోతున్నారు. గత రెండేళ్లుగా సర్వే ప్రక్రియ బాగా ఊపందుకోవడంతో భూముల సర్వేకు దరఖాస్తులు కూడా బాగా పెరిగాయి. ఈ నేపథ్యంలో ఓ సర్వే అధికారి, కొందరు సర్వేయర్లు దందాలకు తెరలేపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు రీ-సర్వేతో కొందరు సర్వేయర్లు క్షణం తీరికలేకుండా ఉండగా..మరో వైపు గ్రామాల్లోని ప్రయివేటు సర్వేలు, ఇళ్ల స్థలాల సర్వేలతో ఎకరాకు ఇంతని, ఇళ్ల స్థలాలకు ఇంతని మరి కొందరు సర్వేయర్లు వసూల్లు చేసి తమ అధికారికి ముట్టచెబుతూ గురు భక్తిని చాటుకుంటున్నారు. సర్వే కోసం అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిందేనని, లేదంటే పలుకుబడి, దందా చేయగలిగిన వ్యక్తుల అండదండలైనా ఉండాల్సిందేనని స్థానికులు విమర్శిస్తున్నారు. యాడికి మండలం మారుమూల ప్రాంతం కదా మమల్ని అడిగేదెవరనే ధీమాతో అక్రమాలకు పాల్పడుతున్నారు. క్షేత్ర స్థాయిలో పెద్ద సంఖ్యలో బాధితులు నెలల తరబడి తిరుగుతున్నామని వాపోతుంటే రికార్డుల్లో అదేమి కనపడటం లేదని అధికారులు బుకాయిస్తుండటం విశేషం. సర్వే యర్లకు సంబంధించి ఎవరూ కూడా తమ శాఖ ఉద్యోగులకు డబ్బులు ఇవాల్సిన పనిలేదని సర్వే ఉన్నతాధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సర్వే సిబ్బంది వ్యవహారాన్ని చక్కదిద్దాలని పలువురు బాధితులు కోరుతున్నారు.



నిరంతరం ఖాళీగా దర్శనమిస్తున్న సర్వే అధికారి కుర్చీ

## సంక్షేమ అభివృద్ధిని సమపాళ్లలో చేశాం

### - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదించండి

అగళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్ అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలల్లో చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా మార్చారని విద్యుత్‌శాఖ, ఘనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. అగళి ఆర్‌కె.కళ్యాణ మండపంలో ఎన్నికలకు సిద్ధం అన్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత చెప్పిన హామీలను 99 శాతం నెరవేర్చారని తెలిపారు. అగళి మండలానికి ఐదు సబ్ స్టేషన్లను ఇచ్చి 35 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. కొత్తగా ఆలూడి పరిధిలో సబ్ స్టేషన్ కావాలని విన్నవించగా దానిని కూడా మంజూరు చేస్తామన్నారు. పెన్షన్లతోపాటు అమ్మఒడి, చేయూత లాంటివి ప్రజలకు అందించామన్నారు. మడకశిర నియోజకవర్గానికి కొత్త సమన్వయ కర్తగా ఈరలక్కప్పను నియమించామని, అతను పేదవాడని అతనిని గెలిపించాలన్నారు. అదే విధంగా హిందూపురం పార్లమెంట్ స్థానానికి శాంతఅనే సమన్వయ కర్తను నియమించామనివారిని కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నాడు నేడు కింద పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లినట్లు తెలిపారు. హంద్రీనీవా ద్వారా రాబోయే రోజుల్లో చెరువులకు నీరు తెస్తామన్నారు. కావున ఎన్నికలకు సిద్ధమని ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, మాజీ మంత్రి నర్సె గౌడ్, భానుమతి, అశోక్, ఈరలక్కప్ప, అనంతరాజు, వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, రంగారెడ్డి, గోకుల అశోక్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, జిబి. శివకుమార్, వీరితో పాటు కన్వీనర్ శ్రీనివాస్, సచివాలయాల కన్వీనర్ మహేంద్ర, మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## స్థలం మంజూరు...సంకల్పం తకరారు..!

### ః పేదలకు సమకూరని ఇళ్ల స్థలాలు..! ః చెవికెక్కించుకోని రెవెన్యూ అధికారులు..!

యాడికి (తాడిపత్రి),ఫిబ్రవరి 2, ప్రభాతవార్తః ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువ కావాలంటే సంబంధిత అధికారుల చిత్తశుద్ధి చాలా అవసరం. ఆ చిత్తశుద్ధి యాడికి మండల రెవెన్యూ అధికారుల్లో మచ్చుకైనా కనిపించడం లేదు. ఇక్కడి అధికారులు, సిబ్బంది వ్యవహారశైలి ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా మారడంతో ప్రజలకు చేకూరాల్సిన లబ్ధి ప్రశ్నార్థకంగా మారింది. రాయలచెరువులో 118 కుటుంబాలకు అందాల్సిన జగనన్న కాలనీ..రెవెన్యూ అధికారుల తీరుతో అందని ద్రాక్షగా మారింది. స్థానికంగానే పరిష్కరించగలిగిన చిన్న చిన్న సాంకేతిక సమస్యలను కూడా మండల స్థాయి రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా స్థానిక ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తూ లబ్ధిదారుల ప్రయోజనాలతో ఆడుకుంటున్నారు. జగనన్న కాలనీ సమస్య జిల్లా స్థాయి అధికారుల చేతుల్లో ఉందంటూ ఎమ్మెల్యేతో బుకాయిస్తూ ఎన్నికల కోడ్‌తో లబ్ధిదారులకు అందాల్సిన ఫలాలను మూసేయాలని మండల స్థాయి రెవెన్యూ అధికారులు చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో చెరువు కొండపై గుర్తించిన కాలనీకి న్యాయపరమైన చిక్కులు రావడంతో ఆదర్శ పాఠశాల సమీపంలోని జాతీయ రహదారి పక్కన ప్రత్యామ్నాయంగా జగనన్న కాలనీని ఏర్పాటు చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలోనే పరిష్కారం ఉండగా ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల పేరు చెప్పి తీవ్ర జాప్యం చేస్తున్న రెవెన్యూ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న వేళ నిరుపేదల ప్రయోజనంపై నీలినీడలు కమ్ముకోవడం చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ ఉన్నతాధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి 118 నిరుపేద కుటుంబాలకు లబ్ధిని చేకూర్చాలని బాధితులు కోరుతున్నారు.



లబ్ధిదారులకు అందనిద్రాక్షగా మారిన జగనన్న కాలనీ

## ఘనంగా చౌడేశ్వరీ దేవి పంచమ జ్యోతుల మహోత్సవం

### జ్యోతుల మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

రాయదుర్గం, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:

పట్టణంలోని 9వ వార్డులో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి పంచమ జ్యోతుల మహోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటి సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ఉదయాన్నే సుప్రభాత సేవ, గంగపూజ, పుష్పఅలంకరణ, మహా మంగళహారతి తదితర పూజలు చేపట్టారు. అనంతరం తెల్లవారు జామున 4గంటలకే అమ్మవారి పంచమ జ్యోతులను ఆలయం వద్ద నుండి పెద్ద ఊరేగింపుతో ఓబుళాచారీ రోడ్డు, బళ్లారి రోడ్డు మీదుగా ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దంపతులు, ఏపిఐఐసి చైర్మెన్, నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని పూజలు చేపట్టారు. అమ్మవారి మహోత్సవం అత్యంత వైభవంగా జరగడంతో ఆంధ్ర,కర్ణాటక తదితర ప్రాంతాల నుండి వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు తీర్థప్రసాదాలు అందించారు.





పంచమ జ్యోతుల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాపు, ఏపిఐఐసి చైర్మెన్ మెట్టు

## ఎమ్మెల్యేగా ఈరలక్కప్పను గెలిపించండి - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

గుడిబండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

గుడిబండ మండలంలో గనులు, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీలలో 99 శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తారని గుడిబండ మండలానికి దాదాపు 284 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందించారని కావున వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీకు మంచి జరిగిందని అనిపిస్తే వైఎస్ఆర్‌సిపికి ఓటు వేయండని ప్రజలను కోరారు. నాడు-నేడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలను ప్రవేశ పెట్టి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంట్ అభ్యర్థిగా శాంతమ్మ, ఎంఎల్ఏ అభ్యర్థిగా ఈరలక్కప్ప పోటీ చేస్తునానరని కావున ఫ్యాన్ గుర్తుకు ఓటు అత్యధిక మెజార్టీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్, సర్పంచు కరుణాకర్‌గౌడ్, జిబి. శివకుమార్, జడ్పీటిసిలు భూతరాజు, అనంతరాజు, మాజీ మంత్రి నరసేగౌడ్, నళిని, రంగేగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, సర్పంచులు రంగస్వామి, అశ్వత్, తిప్పేస్వామి, జగదాంబ కిష్టప్ప, యువరాజ్, గుడ్డదహళ్లి నాగరాజు, ఎస్ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

## గత వైభవం చాటి చెప్పేందుకే హంపీ ఉత్సవం ఆచరణ

### - ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బళ్లారి, ఫిబ్రవరి02, ప్రభాతవార్త; విజయనగరరాజుల గత వైభవం చాటి చెప్పేందుకే హంపీ ఉత్సవం జరుపుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. హంపీలో శుక్రవారం నాడు హంపీ ఉత్సవం- 2024 ఢంకా మోగించడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 550 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల కాలంలో విజయనగరరాజులు హంపీలో దసరా ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిపేవారు. కాలచక్రంలో హంపీలో జరిగే దసరా ఉత్సవాలు మైసూరుకు తరలి, మైసూరు దసరా ఉత్సవాలుగా ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం బళ్లారి జిల్లాకు చెందిన దివంగత ఉప ముఖ్యమంత్రి ఎంపీ ప్రకాష్ హంపీ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. నాటి నుంచి నేటి వరకు హంపీ ఉత్సవాలు జరుగుతున్నాయి. 27వ హంపీ ఉత్సవంలో తాను పాల్గొంటుండడం సంతోషంగా ఉన్నదన్నారు. ముఖ్యమంత్రిగా తాను 6వ సారి హంపీ ఉత్సవాల్లో పాల్గొంటున్నట్లు, ఇది ఒక చరిత్ర అని తెలిపారు. హంపీలో గత వైభవం ఎలా ఉన్నదో అబ్దుల్‌రజాక్ అనే విదేశీయుడు తన గ్రంథంలో పొందుపరిచాడని, రెండు కళ్లతో హంపీని చూడలేమని, హంపీ వీధుల్లో వజ్రవైఢూర్యాలు రాశులుగా పోసి విక్రయిస్తుండడం ఆనాటి విజయనగరరాజుల అద్భుతపాలన ఎలా ఉండేదో తెలిపాడన్నారు. నేటి హంపీ ఉత్సవం జరుపుతున్నది ఆనాటి వైభవాన్ని చాటి చెప్పేందుకేనని చెప్పారు. ఏదేని చరిత్ర తెలుసుకుంటే మాత్రమే భవిష్యత్‌ను రూపొందించాల్సి ఉంటుందని తెలిపిన ఆయన, డా.బి.ఆర్. అంబేద్కర్ ఇదే విషయాన్ని చరిత్ర తెలుసుకోకుండా భవిష్యత్‌ను రూపొందించుకో వాలనుకోవడం మూర్ఖత్వం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జనరంజకమైన పాలన అందిస్తున్నదని, ఐదు గ్యారెంటీ యోజనలతో ప్రజల కు సేవలదిస్తున్నామని, కులాలు, జాతుల మధ్య వర్గవిబేధాలు సృష్టించే రాజకీయ పార్టీలను తరిమికొట్టాలని ప్రజల హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు. విజయనగర జిల్లా ఇన్‌చార్జి మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్, రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ మంత్రి, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర, కన్నడ సంస్కృతిశాఖ మంత్రి శివరాజ్‌తంగడిగి, హోస్పేట ఎమ్మెల్యే హెచ్.ఆర్.గవియప్ప, కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్, బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, సండూరు ఎమ్మెల్యే తుకారామ్, సిరుగుప్ప ఎమ్మెల్యే బి.ఎం.నాగరాజు, హోస్పేట జిల్లాధికారి దివాకర్ తదితరులు పాల్గొన్నారు. మొదటిరోజైన హంపీ ఉత్సవంలో సుమారు లక్ష మందికి పైగా హాజరు కావడం విశేషం. ప్రధాన వేదికైన గాయత్రీపీఠం వద్ద జరిగిన కార్యక్రమానికి అసంఖ్యాకంగా ప్రజలు హాజరు కావడం విశేషం. అనంతరం నాలుగు వేదికల్లో సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది కళాకారులు తమ ప్రదర్శనలు ఇచ్చేందుకు హంపీకి చేరుకోవడం కనిపించింది.





ఢంకా మోగించి హంపీ ఉత్సవాలను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

## ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు..!

### - ఇక అన్నీ తానేనంటూ రెండు రోజులుగా బ్యాంకులో అజమాయిషీ - నిబంధనలకు విరుద్ధంగా సీఈఓ తొలగింపు, మరొకరికి బాధ్యతలు - అధ్యక్షుడినీ మారుస్తానని ఇకపై తనదే పూర్తి అధికారమని తిష్ట - కో ఆపరేటివ్ చట్టంకు విరుద్ధంగా బ్యాంకులో అనూహ్య పరిణామాలు - సదరు వ్యక్తితో కలిసి డీసీఓ దగ్గరకు వెళ్లిన అధ్యక్షుడు, సీఈఓ, డైరెక్టర్లు

ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. రెండు రోజులుగా విశాఖ పట్టణానికి చెందిన రికవరీ ఏజెన్సీ నిర్వాహకుడు ఒకరు బ్యాంకులో అజమాయిషీ చలాయి స్తున్నట్లు తెలియవచ్చింది. ఇకపై బ్యాంకులో అన్నీ తాను చెప్పినట్లే జరుగాలని సిబ్బందికి హుకుం జారీ చేసినట్లు సమాచారం. అంతే కాకుండా ఎలాంటి అధికారాలులేని సదరు వ్యక్తి బ్యాంకు సీఈఓ వేదమూర్తిను తొలగించి ఆయన స్థానంలో ఓబులేసు అనే వ్యక్తిని, అధ్యక్షుడిని తొలగిస్తూ ఆయన స్థానంలో అనంతపురానికి చెందిన అతని అనుయాయుడిని నియమిస్తున్నట్లు ఈ నెల 1వ తేదీన మినిట్స్ రాసినట్లు తెలియవచ్చింది. కో ఆపరేటివ్ చట్టానికి, ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధంగా సదరు ప్రైవేటు వ్యక్తి ఏకంగా బ్యాంకుకు వచ్చి సీఈఓ సీట్లో కూర్చొని పెత్తనం చలాయించడం వివాదాస్పదమవుతోంది. దీన్ని సీరియస్‌గా పరిగణించిన జిల్లా సహకార అధికారి బ్యాంకు ప్రస్తుత అధ్యక్షుడు, సీఈఓ, ముగ్గురు డైరెక్టర్లతోపాటు పెత్తనం చలాయిస్తు న్న సదరు వ్యక్తిని తనవద్దకు రప్పించుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు నష్టాల్లో కూరుకుపోయి గత కొంత కాలంగా లావాదేవీలు ఆగిపోగా డిపాజిటర్లకు డబ్బులు తిరిగి చెల్లించలేని స్థితిలో బ్యాంకు మనుగడే ప్రశ్నార్థకంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తమ డిపాజిట్ల డబ్బును వడ్డీతో కలిపి చెల్లించాలని డిపాజిటర్లు ఆందోళన చేస్తున్న క్రమంలో పాలకవర్గం పలుమార్లు సమావేశాలు నిర్వహించింది. బ్యాంకు లైసెన్సును రిజర్వు బ్యాంకుకు వెనక్కు ఇచ్చి అక్కడున్న సెక్యూరిటీ డిపాజిట్ సొమ్ము తెచ్చుకోవాలని, మొండి బకాయిలు వసూళు చేసి డిపాజిట్లను క్లియర్ చేయాలని చేసిన ప్రయత్నం ఫలించలేదు. చివరిగా జనవరి 19న జరిగిన అత్యవసర సమావేశంలో బ్యాంకు షేరు క్యాపిటల్‌ను పెంచుకోవాలని డిపాజిటర్లందరూ నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే కొందరు డిపాజిటర్లు బ్యాంకులో షేర్ క్యాపిటల్ పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్న విశాఖ పట్టణానికి చెందిన రికవరీ ఏజెన్సీ నిర్వాహకుడిని సంప్రదించి 31న స్థానిక తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటుచేసి అతన్ని ఆహ్వానించి బ్యాంకును పూర్తిగా అతని చేతికి అప్పగించి తమ డిపాజిట్లను రాబట్టుకోవాలని నిర్ణయించారు. ఆ సమావేశంలో ఇటు సహకార చట్టం, అటు రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు నిర్ణయాలు కాకుండా ఏకపక్షంగా నిర్ణయాలు జరుగగా విశాఖకు చెందిన ప్రైవేటు వ్యక్తికి బ్యాంకును అప్పగిస్తున్నామని డిపాజిటర్లు తీర్మాణించినట్లు తెలియవచ్చింది. దీంతో అధ్యక్షుడు, డైరెక్టర్లు, సీఈఓ చేసేదేమీ లేక ప్రేక్షకులుగా నిలిచిపోవాల్సి వచ్చిందని సమాచారం. ఈ క్రమంలోనే సదరు ప్రైవేటు వ్యక్తి ఫిబ్రవరి 1న బ్యాంకుకు వచ్చి అప్పటికప్పుడే సీఈఓ వేదమూర్తిని తొలగిస్తున్నానని అతని స్థానం బ్యాంకులో పనిచేసే ఓబులేసుకు బాధ్యతలు అప్పగిస్తున్నానని, అధ్యక్షుడి స్థానంలో అనంతపురానికి చెందిన తన మిత్రుడు బాధ్యతలు తీసుకుంటాడని మినిట్స్ రాయించారని సమాచారం. ఈ క్రమంలో సీఈఓ వేదమూర్తి చార్జ్ హ్యాండ్ ఓవర్ చేయడానికి వెళ్లి తన తొలగింపు తీర్మాణంలో అధ్యక్షుడితోపాటు డైరెక్టర్ల సంతకాలు చేయించాలని ప్రైవేటు వ్యక్తిని కోరినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే బ్యాంకు సిబ్బందితో 2వ తేదీన సమావేశం ఉందని రావాలని డీసీఓ నుంచి బ్యాంకు సీఈఓకు ఫోన్ రావడంతో ఆయన గడిచిన రెండు రోజుల్లో బ్యాంకులో జరిగిన పరిణామాలను డీసీఓకు వివరించినట్లు తెలిసింది. దీంతో డీసీఓ వారిపై ఆగ్రహం వ్యక్తంచేసి తమకు తెలియకుండా సహకార చట్టానికి విరుద్ధంగా ఎవరు పడితే వారు షేర్ క్యాపిటల్ పెడతామంటే బ్యాంకును ఎలా అప్పగిస్తారని ప్రశ్నించినట్లు తెలిసింది. ఏం జరుగుతుందో వెళ్లి పూర్తి నివేదిక ఇవ్వాలని గుత్తి డీఎల్‌సీఓను ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఆయన 1వ తేదీనే బ్యాంకుకు వచ్చి డీసీఓకు ఇక్కడ జరిగిన తంతు వివరాలు చెప్పడంతో డీఈఓ కార్యాలయం నుండి సీనియర్ సహాయకుడు సాయంత్రానికే బ్యాంకుకు చేరుకొని ఇప్పటికిప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడానికి వీలులేదని అవి చెల్లవని చెప్పి 2న సమావేశానికి రావాలని అందరికీ సూచించి వెళ్లిపోయినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే బ్యాంకు అధ్యక్షుడితోపాటు, సీఈఓ, ముగ్గురు డైరెక్టర్లు, ప్రైవేటు వ్యక్తి డీసీఓతో సమావేశానికి వెళ్లినట్లు సమాచారం.

**చట్ట ప్రకారమైతే ఇది ప్రక్రియ :** నష్టాల్లో ఉన్న బ్యాంకులో పెట్టుబడి పెట్టి, డిపాజిట్లను సెటిల్ చేయాలని ముందుకొచ్చే ప్రైవేటు వ్యక్తులు సహకార చట్టానికి లోబడి, రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు నడుచుకోవాల్సి ఉంటుందని కో ఆపరేటివ్ అధికారులు చెబుతున్నారు. తొలుత సదరు వ్యక్తి బ్యాంకులో సభ్యుడిగా చేరి షేర్ క్యాపిటల్ పెట్టి ఆ తరువాత ఖాళీవుంటే కో ఆప్షన్ సభ్యుడిగా చేరాల్సి ఉంటుంది. ఆ తరువాత బ్యాంకు అధ్యక్షుడి తోపాటు, పాలకవర్గ సభ్యులు రాజీనామా చేస్తే వాటి తీర్మాణాన్ని డీసీఓకు పంపితే ఆయన ఆమోదంతో కలెక్టర్‌కు ప్రతిపాదనలు వెళ్లాల్సి ఉంటుంది. ఆపై నూతన అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ వస్తే నిబంధనల మేరకు ఎన్నిక జరిగి నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుందని సమాచారం. అయితే ఉరవకొండ కో ఆపరేటివ్ బ్యాంకులో ఈ ప్రక్రియ ఊసే లేదని తెలుస్తోంది. ఈ విషయమై డీఈఓ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.



కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు

## ప్రజా సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

### - రూ.2.70 కోట్లతో కేంద్రాల ప్రారంభం, రూ.10 లక్షలు బాధితులకు ఆర్థిక సాయం - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో వుంచని జగనన్న ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అందరికి సంక్షేమ పథకాలు అందిచేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గుత్తి మండలంలో శుక్రవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎర్రగుడి, పెద్దొడ్డి, తురకపల్లి గ్రామాల్లో 2.70 కోట్లతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు, సచివాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధించేందుకు ప్రభుత్వ సేవలను ప్రజలు, రైతులకు వారి చెంతనే అందించేందుకు కోట్ల అంచనా వ్యయంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి సచివాలయం, ఆర్‌బికె, ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఇళ్ల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారిస్తాన్నారు. అంతకుమునుపు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల మామదూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు, నాగార్జున, తిప్పయ్య, శ్రీరాములు మృతి చెందగా వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు సిఎం రిలీఫ్‌ఫండ్ కింద 5 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. తొలి విడతగా శ్రీనివాసులు భార్య మౌనిక, శ్రీరాములు భార్య లక్ష్మీలకు 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందచేశారు. మిగిలిన కుటుంబాలకు త్వరలో ఆర్థిక సాయం అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విశాలాక్షి, ఆయా గ్రామాల సర్పంచులు పాపన్న, లక్ష్మీదేవి, సుందరమ్మ, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు సుభాష్‌రెడ్డి, రంగస్వామి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్ యాదవ్, నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణస్వామి, సుధాకర్, లక్ష్మిరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం




రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తున్న దృశ్యం

## జగన్ నిరుపేదకు టికెట్ ఇచ్చారు.. ఆ సాహసం బాబు చేయగలరా..?

### - చంద్రబాబు డైరెక్షన్‌లోనే షర్మిల విమర్శలు

మడకశిర టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

.ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలకు ఎమ్మెల్యే టికెట్లను అమ్ముకుంటున్నారని రాష్ట్ర భూ గర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శిలు గుప్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని అగళి, రొళ్ల, గుడిబండ, అమరా పురం, మడకశిరలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్పను, ఎంపి అభ్యర్థి శాంతమ్మను వెంటబెట్టుకొని సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహించి పార్టీ నిర్దేశించి పంపిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేద ఉపాధిహామీ దినసరి కూలీ అయిన ఈరలక్కప్పకు టికెట్‌ను కేటాయించారని ఆ సాహసాన్ని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు చేయగలరా అని సూటిగా ప్రశ్నించారు. ఇన్ని రోజులు టిడిపిలోనే కొనసాగిన మాజీ ఎంపిపి కేసినేని నాని స్వయంగా చంద్రబాబు టికెట్లు అమ్ముకుంటున్నాడని విమర్శించడం వాస్తవం కాదని మంత్రి ఎద్దేవా చేశారు. ఏ పార్టీ డబ్బున్న వాళ్లకు టికెట్ ఇస్తుందో అన్నది ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు డైరెక్షన్‌లోనే విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. షర్మిల మడకశిర ప్రాంతంలో పర్యటిస్తుందని తర్వాత కాంగ్రెస్‌కు ఒరిగిందేమీ లేదని మరోపక్క కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనే కనుమరుగైందన్నారు. ఈసారి జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్కసీటు కూడా గెలుపొందే అవకాశాలు లేవని జోష్యం చెప్పారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రస్తుత సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డికి నమ్మి అనేక పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తే ఆయన మరణాంతరం కిరణ్‌కుమార్‌రెడ్డి పొంతన చేరి ఎలా దోచుకున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ఆయన తెలియజేశారు. 2029లో మడకశిర జనరల్ అవుతుంది. కాబట్టి ఆ సీటు నీకు ఇస్తామని భరోఓసా ఇవ్వడంతో రఘువీరా పార్టీలోని పలుమరిని సభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఇన్ని రాజకీయాలు చేసే రఘువీరారెడ్డికి ఎన్నికల్లో పోటీ చేసే దైర్యం ఉందా అని ఘాటుగా విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా బలంను నమ్ముకుని ముందుకు వెళుతుంటే ప్రతిపక్షాలన్నీ కూడా ఏకమై జగన్‌పై అకారణంగా టార్గెట్ చేసి వ్యంగ్యాస్త్రాలనందిస్తున్నారని విరుచుకుపడ్డారు. మేము చేసిన అభివృద్ధి ఏంటో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి చూస్తే తెలుస్తుందని ఆయన తెలిపారు. ప్రతి మండలానికి వందలాది కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలు నిస్వార్థ విశ్వసినేత పాలన అందించే పాండవులకు కౌరవులతో సమానమై ప్రత్యర్థి పార్టీలతో జరగబోవు ఎన్నికల సమరంలో ప్రజలు వైకాపే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. దేశంలోనే ఉంటున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మొదటి స్థానంలో నిలిచారని ప్రశంసలతో ముంచెత్తారు. ఎన్నికలు ఆయన మొదటిరోజు నుండే పతకాల హామీపై సీఎం జగన్ దృష్టి సారించారన్నారు. తద్వారా కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో భారీ విజయంతో జగన్ మరోసారి ముఖ్యమంత్రి అవతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోకవర్గ పరిశీలకులు పోకల అశోక్‌బాబు, మాజీ మంత్రి హెచ్ నర్సగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కుంచటిగా వక్కలిగా కార్పోరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ నళిని రంగేగౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దాల్మిల్ రవిశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శివకుమార్, సర్పంచు కరుణాకర్, జడ్పిటిసిలు అనంతరాజు, నరసింహమూర్తి, భూతరాజ్, సర్పంచు వాగేష్ తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న సమన్వయ కర్త ఈరలక్కప్ప



మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ

## వృత్తిలో అంకితభావం కలిగిన వ్యక్తి సుధాకర్‌బాబు

అనంతపురం,

ఫిబ్రవరి 02 ప్రభాతవార్త

వృత్తిలో అంకితభావం కలిగిన వ్యక్తిగా ఎపిఎస్‌పిడిసిఎల్ సంస్థలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కొమలపాటి సుధాకర్ బాబుకే దక్కుతుందని నగర డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పిటిసి స్టేడియంలో వాకర్స్ అషోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు ఆత్మీయ మిత్రులు పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయు మాజీ రిజిస్ట్రార్ సుధాకర్ బాబు, మాజీ ఎపిపి నాగలింగం, ఆర్ఐఓ రమణ,ఎపిజిడి మేనేజర్ ఆశ్వర్థు, మాజీ టౌన్‌బ్యాంక్ మేనేజర్ లోకనాథ్, రాయల్‌మురళి మోహన్,రిలాక్స్ నాగరాజు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు కోట్ల రవి,సీనియర్ కాంట్రాక్టర్ వెంకట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సుధాకర్ బాబును సన్మానిస్తున్న డిప్యూటీ మేయర్ కొగటం

## ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనం

కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఒక్క ఛాన్స్‌తో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కార్మికుల్లో చైతన్యం తేవడానికి చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం కదిరి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా జీమాన్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కార్మికులను నిండా ముంచేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఉచిత ఇసుక పాలసీ విధానం అమల్లో ఉండేదని, వైకాపా ప్రభుత్వం మాత్రం అక్రమ ఇసుక పాలసీ తెచ్చి కార్మికులకు ద్రోహం చేశారని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కతన్, నాగభూషణ్, సిరాజ్, నిజాంవలి, ఛాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు